ప్రకృతి పరిణామానికీ, మనిషి ఆలోచనా ధోరణికీ సంబంధం వుంటుందంటారు, మన సత్వ శాస్త్ర వేత్తలు. ప్రకృతి భీభత్సంగా వుండి, పైగా, ఆ మనిషి యెప్పుడో తప్పు చేసినవాడయితే?

ఆకాశం ధడధడ లాడుతోంది.

ఉరుముల్తో, మెరుపుల్తో గుండెలు గడగడ లాడ్తున్నాయి. చీకటి ముసుగుల్లో దూరే ఊరు, యిష్టమొచ్చినట్టు వూగే చెట్లు, మనుషుల్ని తొందర పెట్తున్నాయి. గమ్యంచేరే హడావిడిలో భయపెట్తున్నాయి.

కిటికీచువ్వల్ని పడిపోతాయేమోనన్నంత గట్టిగా పట్టుకుని, ప్రళయించ బోతూన్న ప్రకృతిని చూస్తూనుంచున్నాడు సోమసుందరం. అతని మనసుకూడా పైనించి పడబోయే వానలాగానే తొందర పెడుతోంది.

ఏదో అలజడి.

మరింకేదో తపన....

ఏళ్ళ తరబడి ఈ వరవడికి నిలబడే అంతరంగం అర్థంకాని అంతరంగం.

చీకటు కమ్మిన ఆకాశంలో చీల్చుకు వస్తున్న మెరుపులు- చిల్లుపడ్డట్లు కురిసే వాన.

టపటపామని చప్పుడుచేస్తున్న కిటికీ తలుపులవైపు చూశాడు

గాలికి విసురుగా కొట్టుకుంటున్న తలుపులు మూయాలని ప్రయత్నిస్తోంది శారద.

అతిప్రయత్నంమీద తలుపునందుకుని ముందుకు లాక్కోబోతున్న శారద అప్రయత్నంగా క్రిందకి చూసింది. క్షణంసేపు తీక్షణంగా సోమసుందరంమీద ఆగిపోయాయి చూపులు. విసురుగా తలుపు లాగింది.

చటుక్కున కిటికీని వదిలి లోపలకు నడిచి కుర్చీలో వాలాడు. మరో కొద్ది క్షణాలు మరుగున పడకుండానే ప్రత్యక్షమయింది శారద.

"మతి పోతోందాయేం మీకు?" అంది విసుగ్గా - అతనివంక చూడకుండానే చకచకా కిటికీలవైపు అడుగువేసి వాటిని మూస్తూ!

"పోయినా బాగుండును" అన్నాడు పెదిమలు తడుపుకుంటూ.

చురుగ్గా చూసింది. వాటిని తప్పించుకుంటూ పడక కుర్చీలో వెనక్కు వాలాడు కాళ్ళు ముందున్న బల్లమీద వుంచుతూ!

పక్కనే మంచం మీద వుండలా పడేసి వున్న రగ్గును తెచ్చి దులిపి అతని కాళ్ళ మీద కప్పింది.

అతని బాధ ఆవిడకు తెలుసు.

ఆవిడకు తెలుసునని అతనికి తెలుసు. అందుకే యిద్దరూ మాట్లాడరు. అందుకే లైటుతేసి తలుపు దగరేసి వెళ్ళిపోయింది.

కాళ్ళమీద వున్న రగ్గు చిరాగ్గా మంచం మీదకు విసిరేశాడు. లేచి నుంచున్నాడు.

ఆ నాలుగు గోడలు వదిలి ఆరు వారాలు అవుతోంది. అసలు మంచం దిగి, ఆ గదిలో నడవడం మొదలుపెట్టి కూడా నాలుగు రోజులే అవుతోంది.

గుండెలో ఏదో గుబులుగా వుంది.

నరాలు జివ్వుమంటున్నాయి.

నాలిక, గొంతు, పెదాలు అనుక్షణం దేనికోసమో తపిస్తున్నాయి. అదొక చిత్రమయిన అనుభూతి కావాల్సినదాన్ని అందుకోలేక- అది మరిచిపోలేక, కొన్నేళ్ళగా జీర్ణించిపోయిన అలవాట్లు రగిలించే అలజడి అది.

బయట వానజోరు, గాలిహోరు మూసిన కిటికీల్లోంచి వినిపిస్తోంది. ముసురు గమ్మిన వాతావరణం, చలిచలిగా వుంది.

ఇలాంటప్పుడు.... ఒక్క సిగరెట్.... ఒక్క దమ్ము గుండెలనిండా పీలిస్తే!

ఒక్క గుక్క! కమ్మని సువాసనలు వెదజల్లే షివాస్ రీగల్ గొంతు దిగితే!

ఆ సుఖం వీళ్ళకేం తెలుస్తుంది!

ఈ డాక్టర్లొకళ్ళు తన ప్రాణానికి యమకింకరుల్లా దాపురించారు.

డబ్బున్న వాడికే మాత్రం రోగమొచ్చినా, గోరంతలు కొండంతలు చేసి మరీ వైద్యం చేస్తారు.

పాతిక రకాల టెస్టులు... పదిమంది కన్సల్టేషన్సు! ఎక్కడలేని ప్రేమ ఒలకబోస్తారు.

నిజమేమరి తనలాంటివాడు చస్తే! వాళ్ళు బ్రతికేదెలా?


ఇలా రోగుల్ని శాసించి.... రోగాల్ని పోషిస్తే, వాళ్ళ పోషణకు భంగంవుండదు. అందుకే పుస్తకాల్లో వున్న రోగాలన్నీ మనుషులకు పూసేసి మారేడుకాయల్ని చేసేస్తారు.

"ఈ డాక్టర్లందర్నీ కటకటి గోదావరిలో పడేయాలి!" కసిగా అనుకున్నాడు.

గడియారం టంగ్ మంది. చిరాగ్గా దానివంక చూసి, వెళ్ళి మంచంమీద పడుకున్నాడు విశ్రాంతి తీసుకోవాలి.... అనుకుంటూ కళ్ళు మూసుకున్నాడు. మళ్ళీ డాక్టరొస్తాడు. ఏ మాత్రం తేడా కనుపించినా బెడ్ రెషు యింకో వారం పెంచేస్తాడు.

తలుపుతోసిన చప్పుడయింది. పొగలు గక్కుతున్న కాఫీ కప్‌తో అడుగుపెట్టింది శారద.

ఈ వెధవ కాఫీలు.... టీలు.... దానికి కమ్మటి.... దానికి సమానమా?....





# వాన

చెరుకూరి రమాదేవి

ఖర్మ! కాఫీ అందుకున్నాడు.

"అమ్మాయింకా రాలే ?"

"లేదు !"

"ఇంత సేపయిందేం ?"

"ఒకటే వాన! రోడ్లు అవి ఎలా వున్నాయో ! వస్తుంది."

"కారు పంపావా ?"

"........." తల వూగించింది.

"ఎవరు— ఆ చలపతేనా తీసుకు వెళ్ళింది ?"

మళ్ళీ తల వూపింది.

"వాడో చవట. సరిగ్గా డ్రైవ్ చేస్తాడో లేదో ?"

"మీ దృష్టిలో అందరూ చవటలే!"

"ఈ పాటికి ఇల్లు చేరి అరగంట దాటాల్సింది. యింతవరకూ రాలేదంటే...."

"కాలేజీలోనే ఆలస్యం అయిందో.... ఎవరినన్నా దింపడానికే వెళ్ళారో- మరీ

అన్నిటికీ తొందరేనా....?"

"నీకు నా మాటల్లో తప్పు పట్టడం తప్ప మరో పనిలేదు."

ఆ నవ్వును చూస్తేనే భయం సోమసుందరానికి. ఆ నవ్వులో వుండే నిర్మలత్వం. సహజత్వం చూసి ముఖం చాటు చేసుకుంటాడు.

అతను ఏనాడూ అలా నవ్వలేదు. అంత సహజంగా ఎవ్వరినీ నమ్మలేదు. ప్రతి నిముషం తన్నెవరో గమనిస్తున్నారన్న భావన లేకుండా వుండలేదు. తనకు లేని,ఆ ధైర్యం చూస్తే- ఏదో తెలియని జంకు, యీర్ష్య!

"ఇంకా యీ డాక్టర్ దిగినట్లు లేదే!"

మళ్ళీ నవ్వింది.

"ఇందాక చువ్వల వెనక మిమ్మల్ని చూస్తే ఏమనిపించిందో చెప్పనా?"

ముఖం తిప్పుకున్నాడు.

నవ్వుతూ అంది "బోనులో పులిలా!"

"బుట్టలో పాములా! అను. అందుకే యిలా ఆడిస్తున్నారు."అన్నాడు కసిగా!

నవ్వింది. Dont knock our luck." లేచి తలుపు దగ్గరగా వేసి వెళ్ళిపోయింది.

మళ్ళీ యిప్పట్లో రాదు! నిట్టూర్చాడు.

మంచంమీంచిలేచిపచార్లుచే యసాగాడు. వున్నట్టుండి ఆగి టేబుల్ మీదవున్న అద్దం తీసుకు మొహం చూసుకున్నాడు.

ఆరు వారాలుగా ఎండచూడని మొహం తెల్లగా కనుపిస్తోంది. కళ్ళక్రింద నలుపు చోటుచేసుకున్న మచ్చలు కొంచెంతగ్గాయి. కళ్ళల్లో ఎప్పుడూ వుండే ఎర్రజీరల స్థానాన్నే.... అలసట తొంగిచూస్తోంది

ఆరోజు పార్టీనుంచి ఖుషీగా యింటికొచ్చిన సోమసుందరం ఆరువారాలపాటు. మంచం ఎక్కుతాడనుకోలేదు. యిల్లు చేరీ చేరడంతోనే.... వళ్ళంతా చమటలు.... వూపిరందడం కష్టమయింది. మరోక్షణం అతనికి మరేమీ తెలియకుండా పోయింది. మళ్ళీ తెలిసేసరికి యిల్లంతా డాక్టర్ప్లు.... యింజక్షన్ప్లు....ఆక్సిజన్– అదృష్టవంతుడివి అన్నారు.

ఆరోగ్యం చేరుతున్న సమయంలో అలవాట్లను అరికట్టాల్సి రావడం అన్యాయంగా వుంది. ఎప్పుడూ పనితొందర్లో నిద్రాణంగావుండే అంతరంగం అర్థం కాకుండా పోతోంది.

వాకిట్లో ఏవో మాటలు వినిపిస్తున్నాయి. వెళ్ళి తలుపు తెరిచి చూశాడు.

నీళ్ళు కారుతున్న చలపతి! వెనక అరవింద లేదు.

"అమ్మాయిగారు వచ్చారా?" అడుగుతున్నాడు చలపతి.

ఆశ్చర్యంగా చూసింది శారద.

"కాలేజీకి వెడుతుంటే చక్రం గుంటలో దిగి పంక్చర్ అయిందమ్మా బయటకి లాగి, చక్రం మార్పించి వెళ్ళేసరికి, ఆలీశం అయిపోయింది, కాలేజీలో అమ్మాయిగారు లేరు ఆ రోడ్లన్నీ తిరిగి ఆరి స్నేహితురాలింటికి కూడా ఎల్లొచ్చాను-అక్కడాలేరు"అన్నాడు యిబ్బందిగా!

శారద సమాధానం చెప్పేలోగానే.... "మిగిలిన స్నేహితులను ఫోనులో పిల్చి చూడండమ్మా?"చలపతేసలహాయిచ్చాడు.

గబగబా ఫోను వైపు నాలుగు అడుగులేసింది. "రిక్షాలు తిరుగుతున్నాయా?"

"ఏం రిక్షాలమ్మా.... నిన్నటి నుంచి స్ట్రయిక్ అవుతేను."

గుమ్మంలో నుంచున్న సోమసుందరం వులిక్కిపడ్డాడు. రిక్షా వాలాలకు, ఓనర్ప్లకు మధ్య జరుగుతున్న వివాదాలు తనకు తెలియందికాదు. ఓనర్ప్లు అద్దె పెంచమంటున్నారు. రిక్షావాళ్ళు గొడవ చేస్తున్నారు. ససేమిరా లొంగద్దని సలహా యిచ్చింది తనే! వెధవలు రిక్షా లాగడం మానేస్తే రెండు రోజులు గడవ్వు వాళ్ళకు. ఓ వారం రిక్షాలు బాడుగకు వెళ్ళకపోతే నష్టం లేదన్నాడు తనే.

నరాలలో రక్తం ఒక్కసారి ప్రవహించినట్లయింది. గుండె ఎందుకో బరువెక్కుతున్నట్లు అనిపించసాగింది. మెల్లిగా వెళ్ళి పడక కుర్చీలో వాలి కళ్ళు మూసుకో ప్రయత్నించాడు.

బయట హోరు గతం తవ్వుతానంటోంది. లోపల యెదురించని అంతరాత్మ అలజడి పెడుతోంది, తడారిపోయిన గొంతు డ్రింక్ కోసం మారాం చేస్తోంది. మనసు ముళ్ళ పొదమీద నడుస్తోంది.

మళ్ళీ ఏదో అలజడి! మరేదో భయం! యింకేదో అనుమానం.

ఏదో జరిగి పోతోందన్న భయం!

ఆపాలన్న తొందర!

ఏమీ చేయలేని నిస్సహాయత!

అన్నిటినీ మించి అదలించే అంతరంగం! అన్నీ గిర్రున తిరుగుతున్నాయి.

..... ..... ..... ..... .....

వాన! వురుములు మధ్య. రిజర్వాయర్ప్లు చిల్లుపడ్డట్లు రోడ్లన్నీ జలమయం! ఆ నీళ్ళల్లోంచి, జారుగా పోతూ లాంబ్రెట్టామీద తను!

అసలే! మనషులు కొద్దిగా మసలే ప్రాంతం! అందులో ఈ వాతావరణం మూలంగా, మరీ నిర్మానుష్యంగా వుంది.

ఎదురుగా అమ్మాయి. నిండా కప్పుకున్న పమిట అడుగున దాచుకున్న పుస్తకాలు నానిపోతున్నాయి. తడిసిపోయిన పరికిణి కాళ్ళకు చుట్టుకు పోతోంది. గబగబా అడుగులు వేయాలని ప్రయత్నిస్తోంది.

హుషారుగా పోనిచ్చి ఆపాడు ఆ అమ్మాయి పక్కగా! ఆ అమ్మాయి చురుగ్గా .... భయంగా చూసింది. అంతలోనే తన్ని చూడంగానే ఆ భయం తొలిగిపోయింది, మాష్టారుగారి అమ్మాయి లక్ష్మి!

"ఎక్కు-మీ యింటిదగ్గర దింపుతాను"

"అక్కర్లేదండీ! ఎక్కువదూరంలేదు"

"ఇంకా అరమైలుంది. వూ! క్విక్, ఫరవాలేదు."

అంతే! యాక్సిలరేటర్ నొక్కాడు. రయ్యిన పోయింది లాంబ్రెట్టా! మాష్టారు యింటి వైపు కాదు!

తెల్లారేసరికి వాకిట్లో మాష్టారు.

అన్యాయం చెయ్యద్దని అభ్యర్థన!

పెళ్ళి చేసుకోమని వేడికోలు!

అన్నీ వాననీళ్ళల్లో కొట్టుకుపోయాయి.

మూడోనాడు బావిలో లక్ష్మి శవం!

కడుపుమండిన కోర్టు కేసు!

ఆ సమయంలో వూళ్ళోనే లేనన్నాడు లాయరు! అసలు కాలేజీకే హాజరు అవలేదన్నాడు ప్రిన్సిపాలు!

వారంముందే స్వయంగా పై వూళ్లో దింపి వచ్చానన్నాడు బస్ డ్రైవరు.


## ఋణం

వ్యాపారాభివృద్ధికోసం ఆకర్షణీయమైన షరతులమీద భవనం, వ్యాపారం షాపులు, భూములు, థియేటర్లు, లిమిటెడ్ కంపెనీలు, పరిశ్రమలు వగైరాలపై రు. 20,000 లేక ఆ పైన ఋణం లభించును.

వ్రాయండి లేదా సంప్రదించండి. ఫోను: 395126

SUPREME CORPORATION (BANKERS)

F-15 "EVEREST" 7th Floor. Near Famous cine laboratory,
Tardeo Road, BOMBAY-400 034

ఉత్తర ప్రత్యుత్తరాలు ఇంగ్లీషులో

కేసు కొట్టుకుపోయింది.
న్యాయం నిద్దరపోయింది.
మాష్టారు వూరు విడిచిపోయారు!
పేరుకు టీచరు! లోకజ్ఞానం తెలియని మూర్ఖుడు. పులి.... పిల్లి వంశం ఒకటే! వారసత్వం ఒకటి కాదు!
కోతి, గొరిల్లా జాతి ఒకటే!....గుణం ఒకటికాదు!

గొప్పవాడు.... బీదవాడు మనుషులే!
కాని మనుగడలు ఒకటికాదు!
ఆ మాత్రం తెలియని టీచరు భావిభారత పౌరులకి బోధిస్తున్నాడు.

అంతరాత్మ గర్వంగా తల యెత్తింది. అభిమానం మరో అడుగు ముందుకు వేసింది. గతం పూరిగా మరుగునపడి పోయింది. భవిష్యత్తు వుజ్వలంగా బాటలు వేసుకుంది.


కాని యివాళ యెందుకో వానలో కొట్టుకు వస్తోంది. వరదలా వుద్రుతంగా తీసుకు వస్తోంది. మబ్బుల్లో లక్ష్మి మొహం మసగయిపోతోంది. అరవింద మొహం మెరుస్తోంది.

వాన నీళ్ళను చిమ్ముకుంటూ నడుస్తున్న అరవింద. తేనె టీగల్లా ముసురుతున్న మోటారు సైకిళ్ళు!
వాన జోరు! గాలిహోరు! సైకిళ్ళ జోరు! మధ్యలో అరవింద!.. శ్లేష్మంలో ఈగలా!

బయట గదిలో చెడిపోయిన టెలిఫోను వంకా, బయట గుమ్మం వంకా, వదేపదే ఆందోళనగా చూస్తోంది శారద. గడియారం ముల్లు నడవనంటోంది. వాన నిర్వికారంగా వడుతూనే వుంది.

వాకిట్లో కారు- డాక్టరుగారి కారు ఆగింది! డాక్టర్‌గారి వెనుక.... అరవింద!
"అబ్బ ఏం వానమ్మా! డాక్టర్‌గారికారు దోవలో కనుపించకపోతే చచ్చిపోయే దాన్ని...." విసుగ్గా లోపలకు అడుగేసింది తడిపిన కుచ్చెళ్లు ఎత్తిపట్టుకుంటూ!
ఎక్కడో పిడుగు పడింది!
గదిలో దబ్బుమన్న చప్పుడయింది.
గబగబా అటువెళ్ళి తలుపుతీసింది. శారద.

నేలమీద వడివున్నాడు సోమసుందరం. యిప్పుడు అతని మొహంలో యెప్పుడూ ఆవరించివుండే చిరాకు లేదు.
ప్రళయం తరువాత ఆవరించే ప్రశాంతత వుంది!
రిమార్కబుల్‌గా రికవర్ అయిన సోమసుందరంలోని మార్పు అర్థంకాని డాక్టర్, తన వైద్య పరిజ్ఞానాన్ని విమర్శించుకుంటున్నాడు!

Bharat Advt-1179-Tel

# తెల్ల మచ్చల వైద్యం
వైద్యంనుండి చక్కటి ఫలితాన్ని పొందండి

తెల్ల మచ్చల నుండి విముక్తి పొందిన వేలకొలది రోగులు నుండి ప్రశంసలు అందినవి. ఇది అంతి ప్రశంసలు పొందడానికి కారణం ఏమిటంటే ట్రీట్‌మెంట్ మొదలవ్వగానే మచ్చల యొక్క రంగు మారిపోవటం మొదలవుతుంది. మరియు క్రమంగా చర్మం యొక్క రంగు వస్తూ ఉంటుంది. ఒక్కసారి సేవించిన తరువాత ఇది ఎంత బాగా పనిచేస్తుందో చూడండి. నిరాశ చెందిన వేలకొలది రోగులు ఈ చెడు జబ్బు నుండి విముక్తి పొందారు ఇంకా పొందుతూ ఉన్నారు. ప్రచారం కోసం ఒక ప్యాకెట్ మందును ఉచితంగా ఇస్తూ ఉన్నాం. మీరు అనేక విధాలుగా నిరాశ చెంది ఉంటారు ఒక్కసారి వాడి చూడండి. ఎక్కడెక్కడ మచ్చలున్నాయో ఎంత పెద్దవో లేదా ఎన్ని రోజుల నుండి ఉన్నాయో మొదలయిన వివరాలను వ్రాయండి.
ఈ వైద్యంకోసం మందును ఎవరైనా చేయవచ్చును విశ్వసనీయమైన ఫలితాన్ని చూచి మొదలెట్టండి. BHARAT AYURVEDASHRAM P. O. KATRI SARAI (GAYA)